# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంధము - కార్యక్రమం 6

**అనౌన్సర్a:...**క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంధంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హర్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంధంలోని సందేశాన్ని అర్ధం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

ఈ రోజు ఈ శీర్షికలోని రెండవ భాగమును మనము ప్రారభిస్తున్నాము దానిని “తీర్పులు మరియు శ్రమల కాలంలో ప్రాధాన పాత్రలు - ప్రకటన 7-13” అంటున్నాము.

మన అతిధులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న ప్రోఫసర్. నలబైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు.

డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చిలో సీనియరు పాస్టరుగా ఉన్నారు.

డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సెమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:...**మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్. కార్యక్రమాన్ని చూస్తున్నందుకు వందనములు. పరిచయంలో మీరు విన్నట్లుగా, ముగ్గరు ప్రఖ్యాత ప్రవచన పండితులు డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడేస్ లు ఈ రోజు మన కార్యక్రమంలో పాల్గుంటున్నారు. క్రీస్తు విరోధిని గురించి సినిమాల్లోనూ, చర్చలలోనూ చాలా సంగతులు వినే ఉంటారు. అబద్ద ప్రవక్తను గురించి, హర్మగిద్దోనును గురించి బోధకులు చెప్పగా వినే ఉంటారు. ఈ సంగతుల్ని బైబిలు ప్రకటన గ్రంథంలో చెబుతున్న సంగతుల్ని మామూలు ప్రజల కోసం ముఖ్యంగా క్రూరమృగానికి వేయబడిన ముద్ర సంగతి తెలుసుకోవాలి. క్రీస్తు విరోధి ఏంచేస్తాడు యూదా ప్రజల సంగతి ఏమవుతుంది? ఇలాంటి ప్రశ్నలన్నిటికీ ఈ కార్యక్రమంలో జవాబు చెబుతున్నాం.

మనం ప్రకటన 12 వ అధ్యాయంలో ఉన్నాం. పనులన్నీ ముందే జరిగిన తర్వాత ఇక్కడ కొంచం విరామం. తర్వాత సమయం మించిపోతుంది. దీన్లోని పాత్రలు పరిచయం చేయబడతారు. ఎడ్ మనం ముందే చూసిన స్కోర్ కార్డును గురించి జరిగిన సంగతుల్ని గురించి చెప్పండి.

**డా. ఎడ్ హిండ్సన్:...**ఇక్కడ యేసు, యోహానుకు ఈ సంగతుల్ని తెలుపుతూ, సూచనల భావాన్ని అతడు తెలుసుకోవాలని ఆశించాడనుకుంటున్నాను. ఇశ్రాయేలు దేశానికి ప్రతినిధిగా ఉన్న స్త్రీ మగశిశువు మెస్సయ్యను ప్రసవించబోతున్నట్లుగా లేఖనంలో వ్రాయబడింది. ఐతే ఘట సర్పమైన సాతాను, మెస్సయ్య ఈ లోకంలోకి తిరిగి రాకుండా, ఈ లోకాన్ని పరిపాలించకుండా, ఆ స్త్రీ జన్మనిచ్చిన మగ శిశువును చంపాలని

ప్రయత్నిస్తున్నాడు. ప్రధాన దూత మిఖాయేలు, సాతానుతో పరలోకంలో యుద్ధం చేస్తున్నాడు. కనుక నేపధ్యంలో జరుగుతున్న ఆత్మీయ యుద్ధాన్ని ఈ భూమిపైన జరుగుతున్న యుద్ధాన్ని మనం చూస్తున్నాం. తర్వాత సాతాను కొద్ది కాలం భూమికి పడదోయబడుతున్నాడు. అతడికి కోపం. స్త్రీ సంతానంలో శేషించిన వారిపైన కోపాన్ని ప్రదర్శించాడు. వారిని అరణ్యంలోకి తెరిమివేశాడు. తర్వాత 13 వ అధ్యాయంలో సముద్రంలోంచి వచ్చిన క్రూరమృగాన్ని చూస్తున్నాం. ఇది క్రీస్తు విరోధి కావచ్చు. తర్వాత భూమిలో నుండి క్రూరమృగం అబద్ద ప్రవక్తగా చెప్పబడింది. మహా ఘటసర్పమైన సాతాను. ఈ ఇద్దరు మానవ నాయకులను, ఒక రాజకీయ నాయకుడిని, ఒక మతనాయకుడిని అంత్యదినాలలో లోకాన్ని మోసగించేందుకు, ప్రపంచ ఆర్థిక పరిస్థితిని, ప్రభుత్వాలను, మతాలను నియంత్రించేందుకు వాడుకుంటున్నట్లున్నది.

**ఆంకర్ బర్గ్:...**ఔను, మార్క్, ప్రస్తుతం క్రీస్తు విరోధిని గురించి అనేక సినిమాలలో రకరకాలుగా చూస్తున్నారు. కనుక దీన్ని చూస్తున్న పలువురికి ఇది ఆసక్తికరంగా ఉంటుంది. సముద్రంలోంచి వచ్చిన క్రూరమృగం క్రీస్తు విరోధిని గురించి చర్చించుకుందాం. లేఖనంలో అతడికి అనేక పేర్లున్నాయి. అతడి లక్షణాలను అతడికిన్న అధికారాలను అతడు చేస్తున్న పనులను గురించి వివరించండి.

**డా. మార్క్ హిట్చ్ కాక్:...**దానియేలు 7:8 లో మొదటి సారి ఇతడిని గురించి ప్రస్తావించబడింది. అంత్యదినాలలో రోమను సామ్రాజ్యం పునరుద్ధరించబడడాన్ని సూచిస్తున్న పది కొమ్ముల మధ్య ఇతడు ఒక చిన్న కొమ్ములా లేస్తున్నాడు.

**ఆంకర్ బర్గ్:...**ఔను. రాజకీయ నాయకుడు.

**హిట్చ్ కాక్:...**ఔను. దానియేలు తొమ్మిదిలో అతడు "వచ్చినట్టి రాజు". దానియేలు 1 లో "దుర్మార్గుడైన రాజు". 2 థెస్సలొనికయులకు 2 లో "పాప పురుషుడు", "నాశన పుత్రుడు". మొదటి యోహాను పత్రికలో అతడు "క్రీస్తు విరోధి". చివరిగా ప్రకటన 13 అతణ్ణి సముద్రంలోంచి వచ్చు క్రూరమృగమన్నది.

అతడక్కడ నిజంగా ఏంచేస్తున్నాడంటే, ప్రపంచంమీద అధికారాన్ని సాగిస్తూ పరిపాలించే గొప్ప నియంతగా వస్తున్నాడు. అధికారంతో పైకిలేస్తాడు. ప్రారంభంలో చిన్న కొమ్ములా లేస్తున్నందున, ప్రారంభంలో అతడికి పెద్దగా అధికారం ఉండదని తెలుసుకోవాలి. తర్వాత నాయకత్వంలో అధికారంలో పైకి ఎదుగుతాడు. అంతేకాక ప్రారంభంలో సమాధానకర్తవలె  వస్తాడు సమాధానాన్ని గురించి ప్రకటిస్తాడు. ప్రస్తుతం ప్రపంచానికి శాంతి చాలా అవసరం ముఖ్యంగా మధ్య ప్రాచ్యంలో. ఈ విధంగా అతడు అధికారాన్ని సంపాదించుకుంటాడు. ఈ ఏడు సంవత్సరాల మధ్య కాలంలో, అతడి నిజ స్వరూపం బైటపడుతుంది. ప్రపంచంపైన అధికారాన్ని సాగించాలనే అతడి ఉద్దేశం అందరికీ తెలుసుతుంది.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ఇశ్రాయేలుతో శాంతి ఒప్పందంపైన సంతకం చేయబడుతుందని, క్రీస్తు విరోధి ఇశ్రాయేలుతో ఈ నిబంధనను చేసుకున్న తర్వాత శ్రమల కాలం మొదలౌతుందని బైబిలు చెబుతున్నది.

**హిట్చ్ కాక్:...**నిజమే. ఇశ్రాయేలుతో ఈ సమాధాన ఒప్పందం, నిబంధన చేసుకున్న తర్వాత లోకంలో శ్రమలకాలం ప్రారంభమౌతుంది. దానియేలు 9:27 ఈ సంగతి చెబుతున్నది. తర్వాత ప్రకటన గ్రంథంలో శ్రమలకాలం ప్రారంభమైనప్పుడు మొదటి ముద్ర విప్పబడినప్పుడు, తెల్లని గుఱ్ఱం మీద కూర్చున్న వ్యక్తి – ఈ నకిలీ మెస్సయ్య జయించుటకు బయలుదేర తడని వ్రాయబడింది. క్రీస్తు విరోధి ఈ లోకంలోకి వచ్చి సాతాను వలన అధికారాన్ని అందుకుంటాడు. సాతాను తన అధికారాన్ని అతడికిస్తాడు. ఐతే ఇదంతా దేవుని సార్వభౌమత్వపు హస్తం క్రింద జరుగుతున్నదని గ్రహించి మనం ఆదరణపొందగలం. ఎందుకంటే ప్రకటన 13 లో 'దానికి అధికారమివ్వబడినదనే' మాట పలుమార్లు వ్రాయబడి ఉన్నది. కనుక లోకంలో జరుగుతున్న సమస్తాన్ని దేవుడు నియంత్రిస్తున్నాడు. ఇతడు చివరి సారి దేవునిపై తిరగబడేందుకు దేవుడు అనుమతిస్తున్నాడు. ఎవరో చెప్పినట్లు చరిత్ర మానవుని పాపంతో ప్రారంభమై, పాపపు మానవునితో ముగుస్తుంది.

**ఆంకర్ బర్గ్:...**రోన్, క్రీస్తు విరోధి చేయనున్న పనులను గురించి దానియేలు గ్రంధం కూడా చెబుతున్నది. ఈ పనులు శ్రమల కాలం మధ్యలో జరుగుతాయి. అప్పుడు కొండలలోకి పారిపొమ్మని యేసు యూదులకు సలహా నిచ్చాడు. ఆయన దేన్నీ గురించి చెబుతున్నాడు?

**రోడేస్:...** "నాశన కరమైన హేయ వస్తువును" గురించి యేసు చెబుతున్నాడు. యూదుల దేవాలయం అపవిత్ర పరచబడడాన్ని సూచిస్తున్నది. గత చరిత్రలో అంతియోకసు ఎఫిఫనేస్ ఒక పందిని వధించినప్పుడు అపవిత్రత ఏర్పడింది. దేవాలయం అపవిత్రపరచబడింది. క్రీస్తు విరోధి దేవాలయాన్ని అపవిత్ర పరుస్తాడు. అతడు దేవాలయంలో కూర్చోవడమే కాక, అబద్ధ ప్రవక్త ద్వారా ఒక విగ్రహాన్ని పెట్టిస్తాడు దాని చూసినప్పుడు మీరు వెంటనే యెరూషలేము విడిచి వెళ్లిపోవాలి.

**ఆంకర్ బర్గ్:...**యేసు యేమని చెప్పాడు?

**డా. రోన్ రోడేస్:...**మిద్దె మీదనుండి దేనికొరకును క్రిందికి దిగవద్దు అన్నాడు. అప్పుడు గర్భిణులకు శ్రమ. చలికాలమైనచో శ్రమ. వెంటనే ఊరు విడిచి పొమ్మన్నాడు.

**ఆంకర్ బర్గ్:...**వెళ్ళిపొండి.

**రోడేస్:...**వేగంగా పారిపోతే మీరు ప్రాణాలను రక్షించుకో గలరని చెప్పాడు. చూడండి, క్రీస్తు విరోధి ఇశ్రాయేలును మోసగించాడు. ఏడు సంవత్సరాల పాటు నిలిచి ఉండే నిబంధన క్రింద తామున్నామని వారు తలుస్తున్నారు. ఐతే, ఉన్నట్లుండి శ్రమలకాలం మధ్యలో క్రీస్తు విరోధి దేవాలయంలో బల్యర్పనలను నిలిపివేశాడు. జాన్, దీనికి కారణ మేమిటంటే, ఇప్పటి నుండి ప్రజలు తనను మాత్రమే దేవుని వాలే ఆరాధించాలి. మరొక దేవుడిని పూజించకూడదు. మరొక మతాచారాన్ని అనుసరించకూడదు. ఇప్పటినుంచి

అందరు తనను మాత్రమే ఆరాధించాలి. అబద్ధ ప్రవక్త ప్రధాన లక్ష్యం, ప్రపంచ ప్రజలందరు క్రీస్తు విరోధిని ఆరధించేలా చెయ్యడమే.

**ఆంకర్ బర్గ్:...**క్రూరమృగంపైని ముద్ర ఏమిటి?

**హిండ్సన్:...**జాన్, ముద్ర అనగా ఒక పచ్చబొట్టు, గ్రీకు బాషలో దీనినే “కరగ్మా” అంటున్నారు. శాశ్వతంగా నిలిచేలా చర్మం పైన వేయబడే ముద్ర. దానికి ఒక సంఖ్యా, ఒక గురుతు, ఒక పెరుంటుంది. అది క్రూరమృగం పేరు, క్రూరమృగం సంఖ్యా లేదా ముద్ర. గ్రీకు అక్షరాలకు సంఖ్యల విలువను లెక్కిస్తే అది 666 అవుతుంది. కొందరు సూచిస్తున్నట్లు ఇది నీరో సంఖ్య కాదు. ఈ సంఖ్య రావాలంటే అతడి పేరులోని అక్షరాలను మార్చాలి. చరిత్ర ప్రారంభం నుండి ఇతడు ఎవరనే ఊహాగానాలున్నాయి. చార్లెమేనా? నెపోలియనా? హిట్లరా? లేక ఇతడా లేక మరొకడా? నేను వోటు వేయని అధ్యక్షుడా? ఎవరితడు? తెలుసుకోవడం మన పని కాదు. వదలివేయబడిన వారు ఇతడే నిజంగా క్రీస్తు విరోధి. ఇతడి పేరు 666 కు సరిపోతున్నదంటున్నారు.

**ఆంకర్ బర్గ్:...**మార్క్, ప్రపంచ ఆర్థిక పరిస్థితి నియంత్రణను గురించి కూడా చెప్పబడింది. ఈపని ఎలా చేస్తాడు?

**హిట్చ్ కాక్:...**క్రూరమృగపు ముద్రలేనివారు క్రయ విక్రయాలు చేసే వీలుండదని వాక్యమన్నది. కనుక ఈ ముద్ర, ముఖ్యంగా, ప్రజలు, క్రీస్తు విరోధి అధికారాన్ని అంగీకరించిన ఒప్పందమని నేననుకుంటున్నాను. ఇది చరిత్రలో ఒక ప్రత్యేకమైన కాలం. ఇతర కాలాలన్నిటికంటే వ్యత్యాసమైనది. ఇప్పుడు ప్రజలోక తీర్మానాన్ని చేసుకోవాలి. వారు యేసుక్రీస్తునా? క్రీస్తు విరోదినాఎవారిని పూజిస్తారు? కనుక ప్రజలిప్పుడు ఈ ఒప్పందాన్ని చేసుకోవాలి? ఒప్పందాన్ని చేసుకుంటే, కుడిచేతిపైననో, నొసటి మీదనో ఒక ముద్ర వేయబడుతుంది. ఇక వీరు అతడికి సొంతం. వీరికి క్రయ విక్రయాలు చేసే అధికారం వస్తుంది. ఇది పాస్పోర్ట్ లాంటిది, ట్రేడ్ మార్క్ లాంటిది. మీరిక వ్యాపారాలు చేసుకోవచ్చు.

**ఆంకర్ బర్గ్:...**ఆహారం కోసం.

**హిట్చ్ కాక్:...**ఔను, ఆహారం కోసం. కనుక, నన్ను పూజించండి, లేదా చావండి అనే అతడు చెబుతుంటాడు. కనుక అతడు ప్రపంచ ఆర్థిక పరిస్థితిని నియంత్రిస్తాడు. ప్రస్తుతం ప్రపంచం చాలా వరకు కుచించుకు పోవడాన్ని చూస్తున్నాం నేటి ప్రపంచీకరణ వలన, రాజకీయ బలంతో ఒకడు ప్రపంచాన్ని పరిపాలించగలుగుతాడు.

**ఆంకర్ బర్గ్:...**నియంత్రణ.

**హిట్చ్ కాక్:...**అంతేకాక ప్రపంచ ఆర్థిక పరిస్థితి మారి ఒకే వ్యక్తి దీనిని నియంత్రించగలడు. ఇలాంటి పరిస్థితిని తీసుకువచ్చే మార్పులు ఎలా కలుగుతాయనేది మనకు తెలియదు. ఐతే, ఎప్పుడో ఒకప్పుడు, క్రూర మృుగంతో పాటు, అతడి అనుచరుడు అబద్ధ ప్రవక్త ఈ లోకాన్ని నియంత్రిస్తాడు.

**హిండ్సన్:...**నన్ను ఆకర్షిస్తున్న అంశమేమంటే, జాన్, ఈ రోజు మనం జీవిస్తున్న ఈ లోకాన్ని గమనిస్తే, మనం యేసు క్రీస్తు ఎప్పుడు వస్తాడనే సంగతిని చెప్పలేము. ఐతే, ఇశ్రాయేలు వెనక్కు వచ్చేసింది. మధ్య ప్రాచ్యంలో సంక్షోభం ప్రారంభం. ఇలాంటి పనుల్ని చేసేందుకు విపరీత విధ్వంశాన్ని కలిగించే ఆయుధాలు ఇప్పటికే తయారు చేయబడ్డాయి. ప్రపంచ వ్యాప్త ఎకానమీ ఇప్పటికే ఉన్నది. ఇవన్ని హెచ్చరిక దీపాలలా అంతం సమీపమైందని మనల్ని హెచ్చరిస్తున్నాయని నాకు అనిపిస్తున్నది. రంగం సిద్ధమైంది. ఇంకా ఎంత సమయమున్నది? దేవునికే తెలుసు. అందుకే ఏ నిమిషంలోనైనా వెళ్లేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి. ఎందుకంటే, యేసు ఏ క్షణంలోనైనా రావచ్చు.

**రోడేస్:...**చూడండి. ఇక్కడ మరొక సంగతిని చెబుతున్నాను. ఆర్థిక పరిస్థితిని నియంత్రించాలనే అతడి ప్రయత్నం డబ్బులు లేని సమాజంలో మరింత సులభంగా మారుతుంది. కాష్ లెస్ సమాజంలో అందరికీ ఒక

అకౌంట్ నంబరు ఉంటుంది, అమ్మకాలు సాగిస్తున్న ప్రతీ సంస్థకు ఒక ఎకౌంట్ నెంబరు ఉంటుంది. ఇలాంటి పద్ధతి వచ్చినపుడు, ఈ రోజు మనవద్ద ఉన్న సూపర్ కంప్యూటరుతో క్రయ విక్రయాలను మనం సులభంగా నియంత్రించవచ్చు. దీనికోసం ఇప్పటికే రంగం సిద్ధం చేయబడటం ఆశ్చర్యకరం. ఎందుకంటే మనదేశమే కాక. మనకళ్ళముందే అన్ని దేశాలు కాష్ లెస్ గా మారిపోతున్నాయి.

**ఆంకర్ బర్గ్:...**ఔను, మనం మరో సంగతిని కూడా చర్చించాలి. క్రూరమృగం యొక్క ముద్రతో ఆహారం కొనుక్కోడానికి క్రయ విక్రయాలకు వ్యాపారానికి వీలు కలుగుతుంది. ఐతే, దీని వలన ఒక దుష్ఫలితమున్నది. దేవుని పట్టికలోంచి మీ పేరు తొలగించబడుతుంది. నీవు క్రీస్తు విరోధితో చేరతావు. ఐతే క్రూర మృగపు ముద్ర వేయించుకొని వారు ఊరిలో ఆహారాన్ని కొనుక్కోలేరు. వాళ్ళొకవేల అన్నం నీళ్ళు లేకుండా ఆకలితో మాడి చస్తారేమో. ఎందుకంటే ఆహారాన్ని కొనుక్కుందామంటే వారికి ఆహారం ఎక్కడా దొరకదు. కనుక ప్రజలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. మీరింకేమైనా చెబుతారా?

**హిట్చ్ కాక్:...**ఐతే మనలో కొందరు, నేను ఇంకా కొంత కాలం ఆగి ఆ తర్వాత యేసు క్రీస్తును నా రక్షకునిగా అంగీకరిస్తానని చెబుతారు. సంఘం పైకెత్తబడినపుడు నేను వదిలివేయ బడిన తర్వాత రక్షణ పొందుతానంటారు. సంఘం పైకెత్తబడిన తర్వాత రక్షణ చాలా కష్టము. ఆ తర్వాత రక్షణ చాలా కష్టమైపోతుంది. కనుక, దీన్ని చూస్తున్న వారిని కోరుతున్నాను యేసు క్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించాలా వద్దా సిలువపై ఆయన సంపాదించిన రక్షణను అంగీకరించాలా వద్దా అని ఆలోచిస్తూన్న వారికి చెబుతున్నాను వెంటనే అంగీకరించండి. క్రీస్తును మీ రక్షకునిగా అంగీకరించేందుకు ఇంతకంటే మంచి సమయం మీకు మరొకటి దొరకదు.

**ఆంకర్ బర్గ్:...**మంచిది. ఇప్పుడొక విరామం తీసుకుందాం. మేము తిరిగి వచ్చిన తర్వాత క్రూర మృగానికి భాగస్వామి క్రీస్తు విరోధి, అబద్ధ ప్రవక్త, అబద్ధ మత సిద్ధాంతల్ని బోధించేవ్యక్తికి ప్రపంచాన్ని మోసగించేందుకు ఇవ్వబడిన అధికారాన్ని గురించి చర్చిద్దాం సరేనా? చూస్తూనే ఉండండి వెంటనే వచ్చేస్తాం.

*****

**ఆంకర్ బర్గ్:...**సరే మేము తిరిగి వచ్చాం. డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్. డా. రోన్ రోడేస్ లతో చర్చిస్తున్నాం. బైబిలులో అనేక పేర్లతో ప్రస్తావించబడిన క్రూరమృగం, క్రీస్తు విరోధిని గురించి మనం ఈ కార్యక్రమంలో చర్చించుకుంటున్నాం. అతడీ శ్రమల కాలంలో రంగంలోకి వస్తున్నాడు. తాను యూదులను హింసించడం గురించి యూదులతో చేసుకున్న నిబంధనను ఉల్లంఘించడంతో శ్రమల కాలం ప్రారంభమవడం గురించి ఇక్కడ చర్చిస్తున్నాం. ఎడ్, మేరు చెప్పండి. అతడికి అబద్ధ ప్రవక్త అనబడే అనుచరుడున్నాడు. ఎందుకు ఇక్కడ ముగ్గురున్నారు? ఘటసర్పం అనగా సాతాను ఉన్నాడు. క్రూర మృగం క్రీస్తు విరోధి ఉన్నాడు. ఆ తర్వాత అబ్ధ ప్రవక్త ఈ ముగ్గురేం చేస్తున్నారు?

**హిండ్సన్:...**వీరిని మనం అపరిశుద్ధ త్రిత్వమని చెప్పవచ్చును. తండ్రి, కుమారా పరిశుద్ధాత్మలకు బదులు మహా ఘటసర్పం, క్రూరమృగం, అబద్ధ ప్రవక్తలు. అబద్ధ ప్రవక్త ఒక మత నాయకుడు. గొర్రెపిల్లలా కనిపిస్తూ సర్పంలా మాట్లాడతాడు. భక్తుడిలా ఉన్నా, అతడికి సాతాను శక్తి ఇచ్చినందున సాతానులాగా మాట్లాడుతుంటాడు. కనుక తెరవెనుక నుంచి సాతాను క్రీస్తు విరోధిని, మోసగాడైన రాజకీయనాయకుడిని ప్రపంచాన్నే మోసగిస్తున్న మతాచార్యుడిని వాడుకుంటున్నాడు.

సరే, ఈ అబద్ధ ప్రవక్త ఎవరని ప్రజలు రోజంతా కూర్చుని వాదించుకోవచ్చు. అంతేకాక, సంఘం మునుపే పైకెత్తబడి ఉన్నట్లయితే వెనుక వదిలివేయబడిన మతాచారపరుడు, రక్షణను విమోచనను పొందలేదన్న మాట. కనుక అతడెవరైనా కావచ్చు అతడు ప్రెస్బిటేరియను, మెతడిస్టూ, కేథలికు, పెంతెకస్తులు, బాప్టిస్టు –

ఏశాఖవాడైనా కావచ్చును. అతడు క్రీస్తును అంగీకరించకున్న మతాచారపరునిలా ఉన్నాడు. ఐనా అతడు మోసగాడు, ప్రపంచ చరిత్ర ప్రారంభం నుండి ఉన్న పలువురు మోసగాళ్లలో, అబద్ధప్రవక్తలలో అతడు కూడా ఒకడని చెప్పాలి.

**ఆంకర్ బర్గ్:...**రోన్, నేడు లోకంలో ఆత్మ పరమైన మోసం అధికంగా ఉన్నది. లేఖనంలో వ్రాయబడిన కొన్ని సంగతులను అబద్ద ప్రవక్త చేయగలిగినట్లైతే, ప్రజలెందుకు అతణ్ణి అనుసరిస్తారో అర్థం చేసుకోగలం.

**రోడేస్:...**ఈనాడు లోకంలో అబద్ద బోధకులు ఎక్కువకావడంతో అసలైన అబద్ద ప్రవక్త రాకకురంగం సిద్ధమౌతున్నదనుకుంటున్నాను. ఇప్పుడు ఆ పరిస్థితి పెరిగిపోతున్నది ఈనాటి అబద్ద ప్రవక్తలను యోహాను చెప్పిన క్రీస్తు విరోదులతో పోల్చ వచ్చుననుకుంటున్నాను.

**ఆంకర్ బర్గ్:...**చిన్న క్రీస్తు విరోధులు.

**రోడేస్:...**చిన్న క్రీస్తు విరోధులు, వీరు క్రీస్తు విరోధి సిద్ధాంతంతో ప్రోత్సాహాన్ని పొందుతున్నారు. సాధారణంగా వీరికి దేవుడు యేసు క్రీస్తు, సువార్త, క్రైస్తవ సిద్ధాంతాలపై వివధ రకాల పొరపాటు అభిప్రాయాలుంటాయి. ఐతే ఈ నాడు లోకంలో మనం అందిపుచ్చుకోవడానికి అనేక మతాలున్నాయి గనుక ప్రస్తుతం చాలా మంది ఆమతాలన్నిటిని కలిపివేసి అన్ని మతాలకు సరిపోయే విధంగా ఒక సిద్ధాంతం కోసం వెతుకుతున్నారు. లేదా, నేను భక్తిగా జీవించాలని కోరుకుంటున్నాను గాని ప్రత్యేకంగా ఏ సిద్ధాంతాన్ని నమ్మి అనుసరించనని చెబుతున్నారు.

నేను ఇలాంటి వివధ రకాల మతాల నాయకులతో మాట్లాడాను. వారి సభలలో పాల్గున్నాను. వికాన్ సమావేశాలలో, నూతన యుగ సమావేశాలలో కలుసుకున్నాను. జాన్, ఇలాంటి సభలలో కూడా అనేక రకాల అద్భుత క్రియలు జరగడం నేను చూసాను. ఐతే, ఇవన్ని నకిలీ అద్భుతాలని నేననుకుంటున్నాను.

ఐతే ఈ అద్భుతాల్ని చూసిన వారు. "ఓ! ఇది నిజంలాగే ఉన్నది" అని చెబుతున్నారు. ఇలా జరుగుతున్నందున, మహా శ్రమలకాలంలో అబద్ధ ప్రవక్త ఈ లోకంలోకి వచ్చినప్పుడు, ఆకాశంలో నుండి అగ్నిని క్రిందికి దించుతాడు, దీన్ని చూసిన పలువురు. ఇదంతా నిజమైన సిద్ధాంతంలాగే కనిపిస్తున్నది. ఈ శాఖలో నేనూ చేరిపోతానని చెబుతున్నారు.

**ఆంకర్ బర్గ్:...**ఔను.

**రోడేస్:...**దీన్ని నేను నమ్ముతున్నానని చెబుతున్నారు.

**ఆంకర్ బర్గ్:...**మీరు వీధిలో వెళ్తున్నప్పుడు ఆకాశంలోంచి అగ్ని దిగివచ్చి మీ ఎదుట నున్న ఇదుగుర్ని దహించి వేస్తే, ప్రకనున్న వ్యక్తి "ఆ పని చేసింది నేనే నంటే" అతడి మాటను నమ్మాలనిపిస్తుంది.

**రోడేస్:...**నిజమే

**ఆంకర్ బర్గ్:...**మరొక సంగతేమిటంటే, "నేను ఆత్మపరమైన వ్యక్తిని, అన్ని మతాల్ని నమ్ముతాను. నేనే మార్గము, సత్యము, జీవము, నా ద్వారానే తప్ప ఎవడుని తండ్రి వద్దకు రాలేడనే మాట నాకు నచ్చిందని" కొందరంటారు. ఐతే ఇది ఒహారే ఫీల్డుకు వెళ్ళడం లాంటిది. మీకు చికాగోలో ఎక్కడో ఒక యిల్లున్నదనుకోండి. ఆ ఊళ్ళో, అనేక లక్షల మంది ఉన్నారు. మీ ఇంటికెలా రావాలని అడిగితే, ఏదారిలో వచ్చినా మా యింటికి చేరుకోగలరని చెబుతారా? ఐతే, మా యింటికి ఏదారిలో రావాలని మీరు తెలుసుకోక పోతే, చికాగోలో ఎన్నడూ మాయింటికి చేరుకోలేరు.

**రోడేస్:...**ఔను నిజమే.

**ఆంకర్ బర్గ్:...**మరో సంగతి, ఈ అబద్ధపు మతాల గురువుల బోధలను విన్నప్పుడు, వారి పుస్తకాలను చదివినపుడు, మా కార్యక్రమాలకు పిలిపించినపుడు - యేసు క్రీస్తును గురించి బైబిలు చెబుతున్న సంగతులను వారు నమ్మడం లేదని గ్రహించాను.

**రోడేస్:...**ఔను. అది నిజమే. ఈ అన్య మతాలన్నిటి వెనుక సాతాను ఉన్నాడని చెబుతున్నాను. దేన్నీ ప్రజలు నమ్ముతారో అతడికి తెలుసు. ఎప్పుడు సిద్ధాంతాలతో ప్రజల్ని నమ్మించగలడు. లోకంలో ఉన్న రకరకాల ప్రజలకు తగిన విధంగా, వారికి వచ్చే సిద్ధాంతాలను ఎలా ప్రచారం చెయ్యాలో అతడికి తెలుసు. అతడికి దీనిలో గొప్ప అనుభవమున్నది, ఈ విషయాన్నెందుకు చెప్పానంటే, మహా శ్రమల కాలంలో, తనకున్న అనేక వేల సంవత్సరాల అనుభవాన్ని, క్రీస్తు విరోధిసే కాక, అబద్ధ ప్రవక్తను కూడా ప్రభావితం చేసేందుకు వాడతాడు. ప్రజలు దేన్ని నమ్ముతారో అతడికి తెలుసు. దీన్ని వేలాది ఏళ్లుగా గమనించాడు. క్రీస్తు విరోధిని అనుసరించమని ప్రజల్ని ప్రోత్సహిస్తాడు. క్రీస్తు విరోధిపై ప్రజలకున్న ఆరాధనాభావాన్ని మరింత ప్రాచుర్యం చేయడమే అబద్ధ ప్రవక్త యొక్క లక్ష్యం - అతడి ప్రధాన లక్ష్యం, ముఖ్యమైన గమ్యం.

**ఆంకర్ బర్గ్:...**ఔను. క్రీస్తు విరోధి యొక్క ఈ దృశ్యాన్ని అతడెలా పెంచుతున్నాడు? క్రీస్తు విరోధి సిద్ధాంతాల్ని ప్రజలు తిరస్కరిస్తే ఏం జరుగుతుంది?

**రోడేస్:...**దేవుడే దీనికి అనుమతిస్తున్నాడనే సంగతిని మీరు గుర్తుంచుకోవాలి. దీనిని ప్రచారం చేసే పనిని దేవుడే అబద్ధప్రవక్తకు అప్పగించాడు. కనుక సాతాను క్రీస్తు విరోధి, అబద్ధ ప్రవక్తలకు మెడతాడు తగిలించబడింది. దేవుడు అనుమతించిన పనుల్నే వారు చెయ్యగలరు. మీరు క్రూరమృగాన్ని పూజించాలి, లేదంటే మీ జీవితం ముగిసిపోతుంది.

**ఆంకర్ బర్గ్:...**సరే, దీన్ని చూస్తున్న ప్రజలలో పలువురు, చూడండీ, "నేను ఎంతో భక్తిగా జీవిస్తుంటాను. ఐతే నేను ఏ ప్రత్యేకమైన మత సిద్ధాంతాన్ని నమ్మను. క్రీస్తే దేవుని వద్దకు మార్గమనే మాటను నేను నమ్మనని చెబుతున్నారేమో". ఈ విషయాన్ని ప్రస్తావించినందుకు మాపై మీరు కోపగిస్తున్నారేమో. ఐతే ఈ మాట చెప్పింది దేవుడేనని, యేసు క్రీస్తేనని మీరు గుర్తించుకోవాలి. ఇదే జీవితంలో జరగబోతున్నది.

ఎడ్, ప్రజలు తమ జీవిత పరిస్థితిని ఆలోచించుకుని యేసు క్రీస్తు వద్దకు వచ్చేలా, ఆయన వారి జీవితాల్లోకి వచ్చేట్టు అనుమతించేలా చేసేందుకు వారు పాపక్షమాపణను పొంది క్రీస్తును అంగీకరించేందుకు మీరు ఎలాంటి సలహాలనివ్వాలనుకుంటున్నారు?

**హిండ్సన్:...**చూడండి, మంచికి చెడుకు మధ్య సదా ఒక పోరాట ముంటుందని ప్రకటన గ్రంధం స్పష్టంగా తెలుపుతున్నది. ఈ పోరాటంలో దేవుడే జయిస్తాడని దేవుడు వాగ్దానం చేశాడు. ప్రకటన గ్రంధంలో అవిశ్వసుల కొరకొక దుర్వార్త ఉన్నది. వారు క్రీస్తు విరోధి వలనను, అబద్ధ ప్రవక్త వలనను మోసగించబడినారు. క్రీస్తును అంగీకరించిన వారు మహా శ్రమల కాలంలో సంఘంతో పాటు పైకెత్త బడతారనేదే దీనిలో శుభవార్త, శ్రమల కాలంలో క్రీస్తును అంగీకరించిన వారు కూడా ఇదే విధంగా పైకెత్తబడతారు. హార్మగిద్దోను యుద్ధమని లేఖనం చెబుతున్న యుద్ధం వైపు ఈలోకం అతి వేగంగా పరుగుతీస్తున్నట్లైతే, ఆ యుద్ధం జరిగినప్పుడు మీరేమౌతారనేది మీరు తెలుసుకోవాలి. అప్పుడు మీరు ఎక్కడుంటారు? దేవునితో ఉంటారా? సాతానుతో ఉంటారా? సత్యంతో ఉంటారా, అబద్ధ ప్రవక్తతో ఉంటారా?

మీరు హృదయాన్ని పరీక్ష చేసుకుని, "నేను దేన్ని నమ్ముతున్నాను? ఎందుకు దాన్ని నమ్ముతున్నాను? నాపాపల కొరకు మరణించిన యేసులా నన్ను ప్రేమించే వ్యక్తి మరొకడున్నాడా? నా స్థానంలో సిలువను మోస్తాడా?" అని మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోవాలి. యేసు వాలే నిన్ను ఎవ్వరూ ప్రేమించరు. నీ కోసం యేసు

చేసిన పనిని ఎవ్వరూ చెయ్యరు. ఆయన వాలే నిన్నెవ్వరూ రక్షించలేరు. ఆయన నిన్ను మార్చినట్లు మరెవ్వరూ మార్చలేరు. ఆయనను నేనంగీకరిస్తున్నానని తీర్మానించుకునే సమయం వచ్చింది.

**ఆంకర్ బర్గ్:...**ప్రజలారా! ఈ పనిని వెంటనే చేస్తారని ఆశిస్తున్నాను. అలా చేసేందుకు మీకేదీ అడ్డుపడకూడదు. దేవుడు మీతో మాట్లాడుతున్నట్లైతే, తలలు వంచి ఆయన్ను జీవితంలోకి ఆహ్వానించండి. పశ్చాత్తాపపడండి. పాపాన్ని స్వయంగా వదిలేసే శక్తి మీలో లేకపోవచ్చు. శక్తినివ్వమని ప్రార్థించండి. మిమ్మల్ని పూర్తిగా మార్చేస్తానని దేవుడున్నాడు. ఆయన్ను క్రియ జరిగించనివ్వండి.

సరే, దీన్లోని పాత్రల గురించి మనకు కొంచం విరామం వచ్చింది. మహా శ్రమల కాలం మధ్యలో జరిగే సంగతుల్ని గురించి వచ్చే వారం కార్యక్రమంలో మాట్లాడుకుందాం. ప్రసవ వేదన పడుతున్న స్త్రీని గురించి యేసు చెప్పాడు. చివరికి వచ్చినపుడు ఏమౌతుంది? ప్రసవ వేదన పడుతున్న స్త్రీకి నొప్పులు తీవ్రమౌతాయి. తీర్పులు కూడా చాలా వేగంగా వస్తుంటాయి. అవి తీవ్రంగా ఉన్నాయనుకుంటే, పాత్రల తీర్పులను వినేదాకా ఆగండి. వచ్చేవారం దాన్ని చర్చిద్దాం తప్పక చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా, **TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**